ప్రజాశక్తి
మంగళవారం 29 ఆగస్టు 2023
5
కర్నూలు

అమర వీరులకు నివాళులర్పిస్తున్న వామపక్షపార్టీల నాయకులు

వారికి గ్రీన్ సిగ్నల్..?

- వైసిపిలో ఆరుగురికి టికెట్ కన్ఫర్మ్ అయినట్లు ప్రచారం
- సామాజిక మాధ్యమాల్లో జాబితా చక్కర్లు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వారికి వైసిపి తరపున టికెట్ కన్ఫర్మ్ అయిందా? అవుననే అంటోంది సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఓ జాబితా. ఆ జాబితా ప్రకారం ఉమ్మడి జిల్లా నుంచి ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పోటీకి గ్రీన్ సిగ్నల్ పడినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది...

ఎపిలో 175 శాసనసభ స్థానాల్లో నిర్వహించిన సర్వేలో సిట్టింగ్, ఎమ్మెల్యేల్లో ప్రజల మన్ననలు పొంది మరో సారి గెలిచే అవకాశాలు ఉన్న 75 మందితో తొలి జాబితా సిద్ధం అయినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈ 75 స్థానాల్లో రాష్ట్ర మంత్రులతో పాటు తొలి కేబినెట్‌లో మంత్రులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారు. అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, కొత్త ముఖాలు కూడా ఆ జాబితాలో ఉన్నాయన్న చర్చ విస్తృతంగా సాగుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తాజా తొలి జాబితా ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 శాసనసభ నియోజక వర్గాలు ఉండగా వాటిలో 6 నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లు ఆ 75 జాబితాలో ఉన్నాయి. అందులో భాగంగా డోన్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఇక శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణిరెడ్డి పేర్లు వెల్లడవుతుండగా, ఎమ్మిగనూరు నుంచి చెన్నకేశవరెడ్డి పేర్లు ఖరారైనట్లు సామాజిక మాధ్యమాల్లో ఆ జాబితాలో వైరల్ అవుతోంది. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, ఆదోని నుంచి సాయి ప్రసాద్ రెడ్డి పేర్లు ఖరారైనట్లు వైరల్ అవుతున్న జాబితా మూలంగా చర్చ సాగుతోంది. మొత్తంగా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 75 మంది జాబితాపై అధికార పార్టీ నేతలంతా

కూడా చర్చలు చేసుకుంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధికార పార్టీ ఆరు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు వీరేనంటూ జాబితాలో పేర్లు వెల్లడించగా వాటి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. సీనియర్లకు ఎలాగూ టిక్కెట్లు రావడం ఖాయమని వారి అభిమానులు పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కాకపోతే పత్తికొండ, ఎమ్మిగన్నూరు నియోజకవర్గాల్లో ఎవరిని టిక్కెట్ వరిస్తుందోనన్న ఉత్కంఠ అందరిలో ఉండేది. వీటితో పాటు మిగిలిన నియోజక వర్గాల్లో గ్రూపుల గోల అధికంగా ఉంది. ముఖ్యంగా ఎస్‌సి నియోజకవర్గాలైన కోడుమూరులో ఇదే పరిస్థితి ఉండగా, నంది కొట్కూరు లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక కర్నూలులో కూడా అటు వంటి పరిస్థితే ఉందంటున్నారు. ఆయా చోట్ల సిట్టింగ్‌లకు టిక్కెట్లు దక్కుతాయో లేదోనన్న దానిపై అధికార వైసిపి వర్గాల్లోనే ఉత్కంఠ నెలకొంది. కొందరు నాయకులతో ఆయానియోజకవర్గాల్లో పొసగక పోవడంతో అక్కడ తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందోనని అక్కడి నాయకులు ఎదురుచూస్తు న్నారు.ఎవరికి వారు తమకే దక్కుతుందనే ధీమాతో సిట్టింగు ఎమ్మెల్యేలు ఉన్నారు.అధికారికంగా ప్రకటనలు వెలువడే వరకు సోషల్ మీడియాలో వచ్చిన దాన్ని నమ్మడానికి లేదని కొందరంటున్నారు.

విద్యుత్ పోరాటవీరులకు వామపక్షాల నివాళి

- అమరుల స్ఫూర్తితో మరో పోరాటం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు రాజ్‌విహార్ సర్కిలలో విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిలకు వామపక్షపార్టీల ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, కె.జగన్నాథంలు 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం సందర్భంగా బషీర్‌బాగ్‌లో ఆనాటి టిడిపి ప్రభుత్వం జరిపిన పోలీస్ కాల్పులలో అమరులైన విష్ణువర్ధన్, రామకష్ణ ,బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వంద రోజులపాటు వీరోచితంగా చేసిన విద్యుత్ పోరాటం యావత్ ప్రపంచమంతా మన వైపు చూసేలా చేసిందని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు నిరాయుధులుగా పోరాడుతున్న ఉద్యమకారులపై పాశవికంగా పోలీసులు కాల్పులు జరపడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా అనేక మందికి బుల్లెట్ గాయాలు అయ్యాయని అన్నారు. విద్యుత్ పోరాట ఫలితంగా అప్పుడున్న ఉమ్మడి రాష్ట్ర తెలుగు ప్రజలు తర్వాత జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు చిత్తుగా ఓడించారని అన్నారు. ఆ పోరాటంలో పాల్గొన్న వైఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత కరెంటు చార్జీలు పెంచను అని మాట ఇచ్చారన్నారు. వైఎస్. రాజశేఖర్ రెడ్డి వారసునిగా చెప్పుకుంటున్న వైఎస్.జగన్మోహన్ రెడ్డి కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలేసేందుకు విద్యుత్ సంస్థను పూర్తిగా ప్రైవేట్ పరం చేసేందుకు తోడుదొంగలలాగా 2022 విద్యుత్ సవరణ చట్టం తెచ్చి ప్రజలు మోయలేని విధంగా బారాలు వేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో విద్యుత్ ఛార్జీల బారాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి.ఆనంద్‌బాబు,నగేష్, సిహెచ్.సాయిబాబా, ఆర్. నరసింహులు, ఎస్ఎండిషరీఫ్, అబ్దుల్ దేశాయ్. విజయ్, మహమ్మద్ రఫీ, భాస్కర్, పెద్దబాబు, ఉశేన్ బాషా, ఉమాదేవి, ఖమ్‌రున్నిసా, అమీనాబి, సిపిఐ నాయకులు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శరత్, రామచంద్ర, మునిస్వామి, అమీనాభి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ : దిశా డిఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసాంఘిక, సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. కర్నూలు దిశా పోలీసు స్టేషన్ డిఎస్‌పి ఐ. సుధాకర్ రెడ్డి, కర్నూలు సిసిఎస్ డిఎస్‌పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కర్నూలు టు టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని బంగారు పేటలో సోమవారం దాడులు నిర్వహించారు. సిఐలు నాగశేఖర్, శ్రీరామ్, లక్ష్మయ్య, కళావెంకటరమణ, సుగుణ కుమారి, కిరణ్ కుమార్, శ్రీధర్ , శివశంకర్ , ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు. ఆదోని సబ్ డివిజన్ పరిధిలో ఆదోని డిఎస్‌పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఇస్వి పోలీసుస్టేషన్ పరిధిలోని మదిరె గ్రామంలో దాడులు నిర్వహించారు. సిఐలు విక్రమసింహ, నిరంజన రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో పత్తికొండ డిఎస్‌పి పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో దాడులు నిర్వహించారు. సిఐలు కె.మురళీ మోహన్, వెంకటేశ్వర్లు , ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడులలో ... సరైన ధృవ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, 2 ఆటో లు, 154 మద్యం సీసాలు, 260 లీటర్ల నాటుసారా, 4,500 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం, 15 కేజి ల నవసాగరం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు చేసిన దాడులలోఅక్రమ మద్యానికి సంబంధించి 320 కేసులు, 373 మంది అరెస్టు, 73 వాహనాలు, 2,150 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటు సారాకు సంబంధించి 151 కేసులు, 181 మంది అరెస్టు, 2,119 లీటర్ల నాటుసారా , 610 కెజిల బెల్లం, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాటకు సంబంధించి 153 కేసులు , 655 మంది అరెస్టు, రూ.19 లక్షల 74 వేల 863 సీజ్ చేశామన్నారు. మట్కాకు సంబంధించి 111 కేసులు, 124 మంది అరెస్టు, రూ.19 లక్షల 7 వేల 440 సీజ్ చేశామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి 5 కేసులు, 18 మంది అరెస్టు , రూ.80 లక్షల 46 వేల నగదు సీజ్ చేశారు. బైండోవర్ క్రింద 411 మందిని అదుపులోకి తీసుకుని సంబందిత మేజిస్ట్రేట్ల ముందు హాజరుపరిచారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు.

నాటుసారాను స్వాధీనం చేసుకున్న పోలీసులు

'విద్యా దీవెన' కింద రూ.25 కోట్లు జమ

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హులైన 38,597 మంది విద్యార్థులకు సంబంధించిన 35,074 మంది తల్లుల ఖాతాల్లో రూ.25 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన పేర్కొన్నారు. సోమవారం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ , కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ , నగర మేయర్ బివై.రామయ్య, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, కెడిసిసి చైర్మన్ ఎస్ వి విజయ మనోహరి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, బిసి వెల్ఫేర్ ఆఫీసర్, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఒక విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా పేద విద్యార్థులు వారికి నచ్చిన కోర్సుల్లో విద్యను అభ్యసించడమే కాక, వారికి ఎటువంటి ఆర్థిక కష్టాలు రాకుండా ప్రభుత్వమే వారి ఫీజును పూర్తి స్థాయిలో ఫీ రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తున్నారని అన్నారు. జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి తదితర పథకాలతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. కర్నూలు జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద 38597 మంది విద్యార్థులకు సంబంధించి 35,074 మంది తల్లుల ఖాతాలలో రూ.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎస్సీ సంక్షేమం ద్వారా 9543 మంది విద్యార్థులకు రూ.6.27 కోట్లు, ఎస్టీ సంక్షేమం ద్వారా 720 మంది విద్యార్థులకు రూ.51 లక్షలు, బీసీ సంక్షేమం ద్వారా 20,594 మంది విద్యార్థులకు రూ.12.89 కోట్లు, ఇబిసి సంక్షేమం ద్వారా 1877 విద్యార్థులకు రూ. 1.63 కోట్లు, కాపు సంక్షేమం ద్వారా 745 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు, మైనారిటీ సంక్షేమం ద్వారా 4991 మంది ముస్లిం విద్యార్థులకు రూ.3.07 కోట్లు, క్రిస్టియన్ సంక్షేమం ద్వారా 127 మంది విద్యార్థులకు రూ.92 లక్షలు లబ్ధి పొందారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.జగనన్న విద్యా దీవెన కింద ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీ రీయింబర్స్మెంట్ రూ.25 కోట్ల మెగా చెక్కును అందించారు.

ఎలక్షన్ సెల్ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

కలెక్టరేట్లో ఆధునీకరించిన ఎలక్షన్ సెల్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు ఎఆ శ్రీనాథ్, ఎలక్షన్ సెల్ విభాగం సూపరిండెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ఎస్‌ఎజివై కింద ఎంపిక చేసిన గ్రామాలకు రూ.2 కోట్లు

- కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లాలో సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన (ఎస్‌ఎజివై) కింద ఎంపిక చేసిన ఐదు గ్రామాల్లో రూ.2 కోట్ల ఎంపి ల్యాడ్స్ నిధులతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎస్‌ఎజివై కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి సంబంధిత అధికారులతో కర్నూలు ఎంపి అధికారులతో సమీక్షించారు. ఎంపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన అమలవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కింద ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె, తుగ్గలి మండలంలోని రాతన, ఆస్పరి మండలంలోని యాటకల్లు, పెద్దకడబూరు మండలం దొడ్డిమేకల, కర్నూలు మండలం నిడ్జూరు గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఈ గ్రామాల్లో ఇప్పటివరకు 141 అభివృద్ధి పనులు మంజూరయ్యాని, ఇందులో 111 పనులు పూర్తి కాగా, 15 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 15 పనులు ఇంకా చేయాల్సి ఉందని ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలన్ని ఈ 5 గ్రామాల్లో అమలు చేస్తూ, ఆ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి తో ఆదర్శంగా తీర్చిదిద్దితే, మిగిలిన గ్రామాలు కూడా వాటిని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందుతాయని ఎంపీ అధికారులకు సూచించారు. ఈ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎంపీ ల్యాడ్స్ కింద రూ. 2 కోట్లు కేటాయిస్తామన్నారు. ఆ నిధులతో ఐదు గ్రామాలలో కావలసిన స్ట్రీట్ లైట్స్, స్మశాన వాటికలు, రోడ్లు తదితర మౌలిక వసతుల ఏర్పాటు చేసేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎంపి అధికారులను ఆదేశించారు. కర్నూలు మండలం నిడ్జూరు గ్రామంలో ఒహెచ్ఎస్ఆర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అర్డబ్లుఎస్ ఎస్ఇని ఆదేశించారు. కర్నూలు నగరానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరంలో పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం తన సొంత నిధులు రూ.కోటి ఖర్చు చేస్తానని, ఇందులో రోడ్లు తదితర మౌలిక వసతులకు ప్రభుత్వ సహకారం అందించే అవకాశం ఉంటుందేమో పరిశీలించాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు. నేషనల్ బ్యాంబూ మిషన్ కింద చౌడు భూముల్లో వెదురు సాగుకు కేంద్ర ప్రభుత్వం హెక్టార్‌కు 50 శాతం సబ్సిడీ ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన ఎంపిక అయిన గ్రామాల్లో సమాజ పురోగతితో పాటురోడ్లు, విద్య,వైద్యం తదితర అంశాలకు సంబంధించిన మౌలిక వసతులతో సర్వతోముఖాభివృద్ధి సాధించే విధంగా చార్జ్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిడిఒ లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సంజీవ్‌కుమార్

కొత్తకోటలో వర్షం కోసం పూజలు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని కొత్తకోటలో వర్షం కోసం శివాంజనేయ స్వామికి గ్రామ పెద్దల సమక్షంలో, సర్పంచి శ్రీనివాసులు, బాలలు పూజలు చేశారు. ముందుగా తదితరులు తుంగభద్రనదికి వెళ్లి బిందెలతో నీటిని తెచ్చి గంగాజలానికి మొక్కులు తీర్చుకొన్నారు. పంటలు లేక, తాగునిటికి కటకట, రిజర్వాయర్లతో అడుగంటుతున్న జలాలు ఆందోళన కలిగిస్తున్నందున ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచి పేర్కొన్నారు.

ఐటిడిపి సభ్యులకు సమావేశంలో మాట్లాడుతున్న బిటి నాయుడు

వైసిపి ప్రభుత్వ ఆక్రమాలపై డేగకళ్లతో వెంటాడండి

ఐటిడిపి సభ్యులకు టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు సూచన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న అవినీతి, అక్రమ, ప్రజావ్యతిరేక విధానాలపై 'ఐ'టిడిపి సభ్యులు డేగ కళ్లతో వెంటాడి బయట పెట్టి ప్రజలకు వివరించాలని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బిటి నాయుడు సూచించారు. సోమవారం కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో ఐ.టిడిపి అధ్యక్షులు గట్టు తిలక్ అధ్యక్షతన నిర్వహించిన టిడిపి విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఐటిడిపి ట్రైనర్ వరుణ్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పార్టీ యంత్రాంగం మొత్తం కూడా ఐటిడిపి పైన ఆధారపడిందని, పార్టీ అదినేత నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని అన్నారు. వైసిపి ప్రభుత్వం , వైసిపి నాయకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పడంలో కీలక భూమిక పోషించాలన్నారు. రానున్న 6నెలలు పార్టీకి పనిచేసి జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలతోపాటు ఒక ఎంపి స్థానాన్ని గెలిపించేందుకు సోషల్ మీడియాను ఉపయోగించు కోవాలన్నారు. ఐటిడిపి సభ్యులు అఖిల్‌క్రిష్ణ, రవికుమార్, రాఘవేంద్ర, రామాంజనేయులు, నాగరాజు సాలమన్‌రాజు పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడు అంటే చేస్తాడు : హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఏదైనా చెప్పాడంటే చేసి చూపిస్తాడంతేనని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్‌ఖాన్ ఖాన్ అన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరం, 46, 52వ వార్డుల్లో నిర్వహించారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. వీధిలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డిప్రతి ఇంటికి మేలు చేసేలా పథకాలు తీసుకొచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 52వ వార్డ్ వైసిపి నాయకులు వార్డ్ ఇంచార్జి సర్దార్ మహేష్, రమణ, ఈబ్రు, మునిస్వామి,ముఖ్యనాయకులు, వార్డ్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ కార్యదర్శి లలితకు అశ్రునివాళి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : మాజీ గ్రంథాలయ కార్యదర్శి ఎస్.లలిత అకాల మరణం ఎంతో బాధాకరమని గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్యదర్శి కె.ప్రకాష్ అన్నారు. ఎస్.లలిత జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా విజయనగరం జిల్లాలో పని చేస్తున్నారు. సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఎస్.లలిత కర్నూలు జిల్లా వాసి. ఆమె తొలిసారి 1994లో గ్రేడ్ వన్ గ్రంథాలయ అధికారిగా ఆదోని శాఖ గ్రంథాలయంలో చేశారని తెలిపారు. తదనంతరం 2004 పదోన్నతి పొంది కార్యదర్శిగా ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారని చెప్పారు. తర్వాత 2008 నుండి 2016 వరకు కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పనిచేశారన్నారు. అనంతపురం విజయనగరం జిల్లా కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఆమె అకాల మరణం ఎంతో బాధ కలిగిందని తెలిపారు. ఆమె బంధువులకు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తు నివాళులు అర్పించారు. ఈ సంతాప సభకు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కెసి. కల్కుర , డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క , అసిస్టెంట్ లైబ్రేరియన్ వజ్రాల గోవిందరెడ్డి, లైబ్రేరియన్లు ఎస్.బాష, నషీమాబీ, రేణుక, శ్రీనివాస్, నాగ భాస్కర్, ఆఫీసు సిబ్బంది సుదర్శన్, సువర్ణ తదితరులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాయల అధికారి లలిత చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సుభాష్ చంద్రబోస్

తెలుగు వెలగాలి కలకాలం

తెలుగు తల్లి ముద్దుబిడ్డలు తెలుగు జాతి వెలుగు
దివ్వెలు గిడుగు గురజాడ కుందుర్తి, జాషువా శ్రీ శ్రీ సినారె
ఎందరో మహానుభావులు సాహిత్యం సంగీతం నృత్యంమన
తెలుగు సాంప్రదాయ నిధి నిక్షేపం
అమ్మానాన్నలతో తాతయ్య అమ్మమ్మలతో
మామయ్య అత్తమ్మలతో బాబాయి పిన్నిలతో మాట్లాడే
మధురమైన భాష మన తెలుగు ప్రతి బంధువుకు కమ్మటి
పిలుపు అనుబంధాలు ఆప్యాయతలు కలగలుపు ఇన్ని పిలుపులు తాగడా పెట్టి
వెతికిన ఆంగ్ల భాషలో కానరావుగా మిత్రమా
ప్రమాదమైన ప్రమోదమైన అమ్మ అని ఎలుగెత్తి పిలిచి.
మాతృదేవతలతో పంచుకునే ప్రేమమయమైన భాష ఆత్మీయులతో సంభాషించే
స్వచ్ఛమైన భాష...
తెలుగు వారమై ఉండిఆంగ్లంలో మాట్లాడాలని తపన ఎందుకు తెలుగుకు పట్టం
కట్టి ఆంగ్లేయులు సైతం ఆస్కార్ పురస్కారాన్ని మనకు బహుకరించగా ఇంకా
ఎందుకు మన అమ్మ భాషపై చిన్న చూపు దేశ విదేశ భాషల్లోనే తెలుగు లెస్స అని
జేజేలు పలుకుదాం..తెలుగు భాష వెలగాలి కలకాలం

-డాక్టర్ బివి స్వరూప్ సిన్హా, రచయిత

ధనార్జనే ధ్యేయంగా ఇసుక మాఫియా

ఇసుక డంపు వద్ద టిడిపి సత్యాగ్రహం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వెంగన్నబావి ఇసుక డంపువద్ద టిడిపి నిరసన

ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలో ఇసుక మాఫియా దోచేస్తుందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు గౌరు చరిత, బిసి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో దోచేస్తున్న ఇసుక మాఫియాను ఎండగట్టేందుకు టిడిపి ఆధ్వర్యంలో ఇసుక సత్యాగ్రహ నిరసన కార్యక్రమం నగర శివారులోని వెంగన్నభావి ఇసుక డంపు వద్ద చేపట్టారు. డోన్ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి, ధర్మవరం సుబ్బారెడ్డి, నాయకులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, తడకనపల్లి సర్పంచి సహిరాబి, కాసాని మహేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, రాంబాబు, పి జి వెంకటేష్, లక్ష్మీపురం వెంకటస్వామి, చిన్న మారెన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

పేదలు సాగుచేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కల్లూరు మండలంలో కెపితండా , ఉల్లందకొండ, బస్తిపాడు ,దూపాడు బొల్లవరం గ్రామాలలో 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న భూమి లేని నిరు పేదలకు పట్టాలు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామ కృష్ణ డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్ రమేష్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం రామకృష్ణతోపాటు సిపిఎం మండల కార్యదర్శి కె.మధు మండల నాయకులు ఎ.కృష్ణ, రైతుకూలీ సంఘం నాయకులు వెంకట స్వామి తదితరులు కల్లూరు తహశీల్దారుకు విజ్ఞప్తి చేశారు. వారు మాటా్లడుతూ అనేక సంవత్సరాలుగా కొండలు గుట్టలు, చదును చేసిసాగు చేసు కుంటున్నా పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వక పోవడంతో వారికి అంద వలసిన సంక్షేమ పథకాలు అందడం లేద న్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు ప్రతి పేదవానికి భూ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆచరణలో పేదలకు భూమి దక్క లేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం భూమి సాగు చేసు కుంటున్న పేదలకు పట్టాలి స్తామని పత్రికా ప్రకటనలు చేస్తున్నదని, ఇప్పు డైనా సాగు చేసుకుంటున్నా వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. తహశీల్దార్ రమేష్ కుమార్ స్పందిస్తూ సాగు చేసు కుంటున్న ప్రతి పేదవానికి పట్టా ఇస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల సంక్షేమమే వైసిపి లక్ష్యం : కంగాటిశ్రీదేవి

ప్రజాశక్తి-తుగ్గలి

ప్రజల సంక్షేమమే వైసిపి లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మోహన్ రెడ్డి,ఉమామహేశ్వర రెడ్డి, చాంద్ బాషా, సర్పంచి రాచప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా చేస్తుందన్నారు. అందుకే గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలపై వివరిస్తున్నామన్నారు. వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, జగన్నాథ రెడ్డి, నగేష్ యాదవ్,తుగ్గలి మోహన్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుసేని, సొసైటీ చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి, వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, నాగభూషణం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివ, విఆర్ఓ నాగేంద్ర, సురేష్, నరసింహ, రామకృష్ణ, కోదండ వివిధ గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ముస్లింలు ఎమ్మెల్యే శ్రీదేవిని ఘనంగా సత్కరించారు.

అభివృద్ధి పరికరాలకు అనుమతిస్తాం

- ఎపి ఎల్‌డిఎ రాష్ట్ర ఛైర్మన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బనవాసి ఘనీకృత వీర్య ఆబోతు కేంద్రంలో అవసరమైన సాంకేతిక అభివృద్ధికి అనుమతులు ఇస్తామని ఎపి ఎల్‌డిఎ రాష్ట్ర ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, అదనపు సిఇఒ డాక్టర్ రజనీకుమారి తెలిపారు. సోమవారం బనవాసి ఫారంలో ఉన్న ఘనీకృత వీర్య ఆబోతు కేంద్రం (ఎఫ్ఎస్‌బిఎస్)ను సందర్శించారు. బనవాసి ఘనీకృత వీర్య ఆబోతు కేంద్రంలో పశువుల నుంచి వీర్యాన్ని ఎలా తీయాలి, వాటిని ఏ విధంగా స్టోరేజ్ చేయాలి, వాటిని ఎలా వాడుకోవాలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, సంబంధిత విభాగాల డాక్టర్లు ఛైర్మన్, సిఇఒకు వివరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్, రజనీకుమారి మాట్లాడారు. ఈ కేంద్రంలో అవసరమైన సాంకేతిక అభివృద్ధి పరికరాలు, కొరతగా ఉన్న సిబ్బంది, అవసరమైన అభివృద్ధి పనుల కోసం అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో చిన్న, చిన్న సమస్యలు, కొన్ని సాంకేతిక పరికరాలు అవసరం, సిబ్బంది కొరత ఉందని డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ రాష్ట్ర ఛైర్మన్‌కు విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. తమ ఫారానికి సంబంధించిన భూమిని ఆక్రమించుకొని అన్యక్రాంతానికి పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని, అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టిని కూడా కాపాడుకోవడానికి సెక్యూరిటీ సిబ్బందిని పెంచుతామని తెలిపారు. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల పశుగణాభివృద్ధి ఛైర్మన్లు జగన్మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సంతోష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ వసంత రాయలు, డాక్టర్లు చంద్రశేఖర్, జగదీష్, సత్యనారాయణ, అమృత, లావణ్య, సీనియర్ అసిస్టెంట్లు వీరేష్, నాయక్, సురేష్ పాల్గొన్నారు.

జింకల బారి నుంచి పంటలను కాపాడాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - ఆస్పరి

జింకల బారి నుంచి పంటలను కాపాడాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, మధు రెడ్డి కోరారు. సోమవారం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 20 ఏళ్ల నుంచి మండలంలోని రైతులు సాగు చేసిన పంటలను జింకలు నాశనం చేస్తున్నాయని తెలిపారు. పాలకులు, అధికారులకు రైతు సంఘం నాయకులు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్లలో పంట పెరిగే వరకు రాత్రి, పగలు కాపలా కాస్తూ, పంటను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు స్పందించి జింకల బారి నుంచి పంటలను కాపాడేందుకు దేవరగట్టులో జింకల పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. రైతుసంఘం నాయకులు భాస్కర్, నాగరాజు, సంజీవ్, వీరేష్ పాల్గొన్నారు. **కౌతాళం** తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం స్పందనలో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, నాయకులు ఉలిగయ్య, నారాయణ, ఎంకోబా, వీరేష్, సత్యప్ప, వలీ, వెంకన్న పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

పనులను ప్రారంభిస్తున్న పీఠాధిపతులు

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పలు అభివృద్ధి పనులను రిబ్బన్ కట్ ప్రారంభించారు. సోమవారం శ్రీమఠం ఆధ్వర్యంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు కార్ పార్కింగ్‌లను, రూ.1.6 కోట్లతో వంద గదుల సముదాయాన్ని ఆధునీకరించిన విజయీంద్ర వసతి గృహాన్ని, రూ.9.6 కోట్ల భక్తుల విరాళాలతో 78 గదుల సముదాయాన్ని ప్రారంభించారు. పండితుల వేద మంత్రాలతో, మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు మాట్లాడుతూ... కారు పార్కింగ్ సదుపాయం లేక వాహనదారులు ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కారు పార్కింగ్ సదుపాయం వల్ల కొంత ఉపశమనం లభిస్తుందన్నారు. శుభ్రతను పాటించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులకు వసతి సౌకర్యం ఆధునీకరణతో అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. నూతనంగా భక్తుల దాతృత్వంతో 78 గదులతో నిర్మించిన నరహరతీర్థ వసతిగృహాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రపతి ప్రతిభ అవార్డు గ్రహీత, డాక్టరేట్, పండిత కేసరి మహామహోపాధ్యాయ బిరుదాంకితులు రాజా ఎస్ గిరియాచార్యులు, శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె.శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారులు శ్రీపతిఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ఇఇ సురేష్ కోనాపూర్, సూపరింటెండెంట్ పురాణిక్ రాఘవేంద్ర, ఎఇ బద్రి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, కాంట్రాక్టర్ ఓబులయ్య, ఇంజినీర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృథా కావు

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

విద్యుత్ అమరవీరుల పోరాటాలు ఊరికే పోనివ్వబోమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు తెలిపారు. సోమవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో విద్యుత్ పోరాట అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల నాయకులు హనుమంతు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచుతూ రైతులు, ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విద్యుత్ చట్టాలు తీసుకొస్తున్నాయని తెలిపారు. ఒక యూనిట్‌కు 45 పైసల చొప్పున విద్యుత్ చార్జీలు పెంచుతున్నాయని చెప్పారు. మొబైల్‌కు రీచార్జీ ఎలా చేయించుకుంటామో అలా విద్యుత్ మీటర్లకు బిగిస్తూ నెలకు విద్యుత్ రీచార్జీ చేసుకునే విధంగా ఈ ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని తెలిపారు. ఆగస్టు 28, 2000వ సంవత్సరంలో టిడిపి పాలనకు వ్యతిరేకంగా, విద్యుత్ చార్జీలు తగ్గించాలని బషీర్‌బాగ్‌లో జరిగిన ఉద్యమం ఎప్పటికీ మర్చిపోలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు రాజు, ఎంఎల్ పార్టీ సంజీవ్, నరసింహులు, ఐఎఫ్‌టియు సత్తన్న, బాలరాజు, సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, సిఐటియు నాయకులు రాముడు, అబ్దుల్లా, రాజు, కెవిపిఎస్ నాయకులు ఆంథోని, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నందవరంలో సిపిఎం నాయకులు ఎల్లేష్ అధ్యక్షతన విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు సి.గురుశేఖర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సెప్టెంబర్ 1న సచివాలయాల ముందు జరిగే ధర్నాలు, 4న ఎంపిడిఒ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు రవి, సంతోష్, నగేష్, కొండన్న, స్వామిదాసు పాల్గొన్నారు. **ఆస్పరి**లోని సుందరయ్య భవనంలో అమరవీరుల చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు హనుమంతు, సిపిఎం నాయకులు రామాంజనేయులు, రంగస్వామి, రామాంజినేయులు, మధు రెడ్డి, షేక్షావలీ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని సిఐటియు కార్యాలయంలో శ్రీనివాసులు అధ్యక్షతన సంస్మరణసభ నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఎం.రంగన్న, వై.రంగన్న, బండ్లయ్య, మహేంద్ర, బలరాముడు, రామాంజిని, కుమార్, మహేష్, కాంతయ్య, రాజు, రాముడు పాల్గొన్నారు.

పొట్టేళ్ల చోరీకి యత్నించిన యువకులు

- దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని ఎన్నేకండ్ల గ్రామంలో పొట్టేళ్ల దొంగతనానికి యత్నించిన యువకులను గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... ఈనెల 18న రాత్రి ఎన్నేకండ్ల గ్రామంలో కుమ్మరి బజారికి చెందిన సుమారు రూ.35 వేల విలువ చేసే రెండు పొట్టేళ్లు చోరీకి గురయ్యాయి. చోరీకి గురైన రోజు గ్రామంలో వేరుశనగ మిషన్ ఆడించడానికి కడివెళ్ల గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కూలీలుగా వచ్చారు. బజారి ఇంటి వద్ద ఉన్న పొట్టేళ్లను చూసి ఆయన భార్యతో పొట్టేళ్లు అమ్ముతారా అని అడిగారు. దాహంగా ఉందని, నీళ్లు ఇవ్వండని అడిగి తాగి వెళ్లారు. అదే రోజు రాత్రి రెండు పొట్టేళ్లు చోరీకి గురయ్యాయి. ఉదయం గ్రామంలో పనికి వచ్చిన యువకులను విచారించగా తమకు తెలియదని వారు బుకాయించారు. తిరిగి 27న రాత్రి రెండు మోటారు సైకిళ్లపై ఆరుగురు వచ్చి ఒక బృందం గ్రామ సమీపంలో బోయ బాలుకు చెందిన గొర్రెల మంద నుంచి మూడు గొర్రెలను దొంగిలించారు. మరో బృందంలోని ముగ్గురు యువకులు మోటార్ సైకిల్‌పై గ్రామంలో బోయ చిన్న హనుమంతు గొర్రెల మంద వైపు వెళ్తుండగా అప్రమత్తమైన గ్రామస్తులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో గతంలో చోరీకి గురైన రెండు పొట్టేళ్లను కూడా తామే దొంగలించినట్లు యువకులు అంగీకరించారని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదుతో కౌలుట్ల, చంద్ర, శ్రీనివాసులు అనుమానితులను అదుపులోకి తీసుకొని గ్రామంలో విచారించి దర్యాప్తు చేస్తున్నట్లు గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు.

విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఉద్యమం

- సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ చార్జీలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. విద్యుత్ రంగంలో వినాశకర సంస్కరణలను వ్యతిరేకిస్తూ సాగిన మహోద్యమంలో అశువులు బాసిన రామస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డికి సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులర్పించారు. సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు సుదర్శన్, లక్ష్మన్న అధ్యక్షతన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు, సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలను ప్రతిఘటించడంలో తెలుగు ప్రజలకు ఘనమైన చరిత్ర ఉందని తెలిపారు. 2000వ సంవత్సరంలో సాగిన మహోద్యమం బషీర్‌బాగ్ కాల్పుల్లో ముగ్గురు యువ కిశోరాలు ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. విద్యుత్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని తెలిపారు. సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు లింగన్న, రాజు, నాయకులు లక్ష్మిరెడ్డి, యంకప్ప, ప్రకాష్, అంజిబాబు, ఈరన్న, గోపాల్, తిప్పన్న, ముక్కన్న, వీరేష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

జనసందోహం.. ఉరుకుంద...

- ఈరన్న స్వామి నామస్మరణతో మార్మోగిన క్షేత్రం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రావణమాసం.. ఉరుకుంద క్షేత్రం.. భక్తజన సందోహం... పుణ్యక్షేత్రం నలువైపులా ఈరన్న స్వామి నామస్మరణతో మార్మోగింది. జిల్లాలో నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాస ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆదివారం సాయంత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రావణమాసం రెండో సోమవారం కావడంతో ఆంధ్రా రాష్ట్రం నుంచే కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. పుణ్యక్షేత్రానికి నాలుగు వైపులు కౌతాళం, ఆదోని, కోసిగి, హాల్వి రహదారుల వైపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు భక్తులు వ్యాపించారు. పుణ్యక్షేత్రంలో ఇసుక వేస్తే రాలనంత జన సందోహంతో కళకళలాడింది. సోమవారం తెల్లవారుజామున భక్తులు తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు ఆచరించారు. తడి గుడ్డలతోనే మహిళలు స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి పూజలు చేశారు. మరి కొంతమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి దర్శనం కోసం ఆదివారం రాత్రి నుంచి భక్తులు బారులు తీరడంతో దేవాలయ అధికారులు రాత్రి నుంచే దర్శన సౌకర్యం కల్పించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలో నిలిచి ఉన్నారంటే ఏ స్థాయిలో భక్తులు తరలివచ్చారో అర్థమవుతోంది. పుణ్యక్షేత్రంలో అన్నదాన సత్రం, టికెట్ కౌంటర్లు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్ట ప్రాంతాలు భక్తులు కిటకిటలాడాయి. దేవాలయ సహాయ కమిషనర్ వాణి, పాలకమండలి అధ్యక్షులు నాగరాజు గౌడ్, పర్యవేక్షకులు వెంకటేష్, రామ్మోహన్, దేవాలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా పర్యవేక్షించారు.

20 ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం 20 ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. భక్తులకు అవసరమున్న చోటును గుర్తించి ప్రత్యేకమైన సింటెక్స్ స్టాల్ ఏర్పాటు చేశారు. కల్యాణ కట్ట వద్ద షవర్లను ఏర్పాటు చేశారు. చాలామంది భక్తులు తుంగభద్ర దిగువ కాలువలోనే స్నానాలు ఆచరించారు. భక్తులకు నీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

భారీ బందోబస్తు

ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మరికొంతమంది సిఐలు, ఎస్ఐలతో బందోబస్తు నిర్వహించారు. కల్యాణకట్ట, దర్శనం క్యూ లైన్, తుంగభద్ర దిగువ కాలువ వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రంలో ముఖ్యమైన చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

కాలువలో స్నానాలు చేస్తున్న భక్తులు

రెండు చోట్ల గొలుసు దొంగతనం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో రెండు చోట్ల గుర్తు తెలియని వ్యక్తులు గొలుసు దొంగతనానికి పాల్పడంతో మహిళలు భయాందోళనకు గురయ్యారు. సోమవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన ఒంటరి మహిళను లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీకి పాల్పడినట్లు తెలిసింది. వెంకన్నపేటకు చెందిన నాగరత్నమ్మ ఎస్‌కెడి కాలనీలోని పిరమిడ్ పార్క్ వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె గొంతులోని గొలుసును లాక్కెళ్లి పరారైనట్లు సమాచారం. గొలుసు విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని బాధితురాలు టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలోని రైల్వే గేట్ మట్టి రోడ్డులో నడుచుకుంటూ కూలి పనికి వెళ్తున్న మహిళ గొంతులోని పూసల దండను కూడా లాక్కెళ్లినట్లు తెలిసింది. ఆ మహిళ వివరాలు తెలియాల్సి ఉందని టూటౌన్ సిఐ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - హొళగుంద

పట్టణంలోని ఎంపిడిఒ సమావేశ భవనలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి నూర్జాన్‌బీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాధా తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడారు. గత శనివారం కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారుల హాజరయ్యేలా చూస్తామన్నారు. పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

సరసమైన ధరకే ప్లేట్ భోజనం

- ఆహా క్యాంటీన్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రభుత్వం నుంచి అందిన వడ్డీ లేని రుణాలతో చిరు వ్యాపారం చేస్తూ ప్రమీల అనే పొదుపు మహిళ రాణిస్తున్నారు. నాలుగు రకాల ప్లేట్ భోజనాన్ని కేవలం రూ.20లకే అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. భోజనం రుచి, శుచి బాగుందని ప్రమీలను వినియోగదారులు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా, చేయూత పథకాల ద్వారా పొదుపు మహిళలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలతో ఈ వ్యాపారం ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

వినియోగదారులకు భోజనం అందిస్తున్న నిర్వాహకులు

డాక్యుమెంట్ మిస్సింగ్

కుడిగి షమీమ్‌బాను W/o కుడిగి సాబిర్ బాషా ఇంటి నెం.20/329-1, వెంకన్న పేట, ఆదోని, అను పేరు గాల ప్లాట్ డాక్యుమెంట్ మిస్సింగ్ అయింది. డాక్యుమెంట్ నెంబర్ 2355/1983 సర్వే నెంబర్‌లో 235/ఎ మరియు 235/బి ప్లాట్ నెంబర్ 74,77 మందగిరి పరిధిలోనిది. ఈ డాక్యుమెంట్ 20-08-2023న ఆదోని రిజిస్టరు ఆఫీస్ నుండి ఎస్.బి.ఐ బ్యాంకు కు ఆటోలో వస్తుండగా డాక్యుమెంట్ మిస్సైంది.

దొరికినవారు 7780443370 సెల్ నెం.కు తెలియజేయగలరు

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O. S. No.25/2021

1) గంగవరం మహేశ్వరమ్మ @ చెవ్వా పరమేశ్వరమ్మ,
వయస్సు 66 సం॥లు,
W/o. గంగవరం రామ తులసీశ్వర్ రెడ్డి హిందూ, హౌస్ వైఫ్
R/o. గువ్వంపాడు విలేజ్ @ మహానంది మండల్,
నంద్యాల జిల్లా.
2) అయ్యలూరు మల్లమ్మ @ చెవ్వా మల్లమ్మ,
వయసు 70 సం॥లు,
W/o. అయ్యలూరు నాగ బాసిరెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o. చాబోలు పోస్ట్ & విలేజ్, నంద్యాల మండల్ & జిల్లా.
...వాదులు

Vs

D2: మాలికిరెడ్డి లక్ష్మీ పార్వతి @ చెవ్వా లక్ష్మీ పార్వతి
వయస్సు 62 సం॥లు,
W/o. లేట్ మాలికిరెడ్డి చిన్న నారాయణ రెడ్డి,
హిందూ, హౌస్ వైఫ్,
R/o H. No.89-219, శ్యామల నగర్, బి-క్యాంప్,
నియర్ ఆర్మీ క్యాంప్, కర్నూల్ జిల్లా. ...ప్రతివాదులు

ప్రతివాదుల కి దావా సమను

వాదులు, ప్రతివాదులు అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఉన్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 15-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 15-09-2023

K. సాయి స్వరూప్
E. మల్లికార్జున రెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్లు,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No.330/2021 IN O.S.No.25/2021

1) గంగవరం మహేశ్వరమ్మ @ చెవ్వా పరమేశ్వరమ్మ,
వయస్సు 66 సం॥లు,
W/o.గంగవరం రామ తులసీశ్వర్ రెడ్డి, హిందూ, హౌస్ వైఫ్
R/o. గువ్వంపాడు విలేజ్ @ మహానంది మండల్,
నంద్యాల జిల్లా.
2) అయ్యలూరు మల్లమ్మ @ చెవ్వా మల్లమ్మ,
వయసు 70 సం॥లు,
W/o.అయ్యలూరు నాగ బాసిరెడ్డి,
హిందూ, హౌస్ వైఫ్, R/o.చాబోలు పోస్ట్ & విలేజ్,
నంద్యాల మండల్ & జిల్లా. ...వాదులు/ పిటిషనర్లు

Vs

R2 మాలికిరెడ్డి లక్ష్మీ పార్వతి @ చెవ్వా లక్ష్మీ పార్వతి,
వయస్సు 62 సం॥లు,
W/o. లేట్ మాలికిరెడ్డి చిన్న నారాయణ రెడ్డి,
హిందూ, హౌస్ వైఫ్,
R/o. H. No.89-219, శ్యామల నగర్, బి-క్యాంప్,
నియర్ ఆర్మీ క్యాంప్, కర్నూల్ జిల్లా.

...ప్రతివాదులు/రెస్పాండెంట్

రెస్పాండెంట్ కు ఆర్డర్ -39 రూల్ -1 నోటీసు

పిటిషనర్లు, రెస్పాండెంట్ అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఇంజక్షన్ కోరినందున సదరు పిటిషన్ లో నీ యొక్క హాజరు నిమిత్తం 15-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా పిటిషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 15-09-2023

K. సాయి స్వరూప్,
E. మల్లికార్జున రెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్లు,
ఆళ్లగడ్డ.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

- ఎడిఎ సునీత

ప్రజాశక్తి - హాలహర్వి

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటనూ తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని ఎడిఎ సునీత తెలిపారు. సోమవారం హాలహర్వి గ్రామంలోని రైతు రామకృష్ణ పొలంలో పంట నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను జియో ట్యాగ్ ద్వారా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. పంటల నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి సబ్సిడీలు, రైతు భరోసా, ఇన్సూరెన్స్ వర్తించవని చెప్పారు. ఈ-క్రాప్ బుకింగ్‌కు ప్రతి రైతూ సహకరించాలన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఖరీఫ్‌లు పంటల సాగు చేసిన ప్రతి రైతూ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసు పుస్తకం, సర్వే నెంబర్లు తదితర వివరాలు ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పంటల బీమా వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంద్రజ, తలారి ఆంజనేయులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజల దాహార్తిని తీర్చండి

- స్పందనలో కాంగ్రెస్ వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణ ప్రజల నీటి దాహార్తిని తీర్చాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బోయ నీలకంతప్ప కోరారు. సోమవారం స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీకి అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వహించడంతో నీటి కష్టాలు ఇప్పట్లో తీరేలా కనబడడం లేదన్నారు. పట్టణ కార్యనిర్వహణ అధ్యక్షులు దిలీప్ ఢోకా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు, కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, శ్రీనిత్, రాము పాల్గొన్నారు.

రైతులెలా బతకాలి..?

- ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలి
- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని, ఇలా ఉంటే రైతులు ఎలా బతకాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ప్రశ్నించారు. నియోజకవర్గంలో రెండు నెలలుగా వర్షాల్లేవని, తుంగభద్ర నదిలో నీరు లేదని తెలిపారు. బోర్ల కింద పంటలు సాగు చేద్దామంటే ప్రభుత్వం సక్రమంగా విద్యుత్ ఇవ్వడం లేదని చెప్పారు. సోమవారం కోసిగిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓవైపు విద్యుత్ చార్జీల మోత, మరోవైపు తినడానికి తిండి లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు పొలాల్లో రెండు, మూడుసార్లు విత్తనాలు నాటినా మొలకెత్తలేదన్నారు. ప్రభుత్వం వెంటనే నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని రైతులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని మండలాలను కరువుగా ప్రకటించాలని, ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని డిమాడ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. తుంగభద్ర నదిలో నీరు లేక ఇసుక తేలి బోసిపోతోందని తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని, 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో జరిగిన అశ్వర్థ వృక్ష వివాహ వేడుకలకు తిక్కారెడ్డి హాజరయ్యారు. తిక్కారెడ్డికి స్వాగతం పలికి ఆశీర్వదించి, ప్రత్యేక పూజలు చేశారు. శాలువా, పూలమాల వేసి సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్, నాయకులు వెంకటేష్, నాడిగేని రంగన్న, పెండ్యాల భరద్వాజ్ శెట్టి, రవితేజ శెట్టి, హోటల్ వీరేష్, వడ్డే రామయ్య, ప్రభాకర్ రెడ్డి, మాదేవా, ఎంపిటిసి రాజు, నరసయ్య, శ్రీనివాసులు, ఉమర్ సాబ్, కలందర్, వడ్డే ఉల్లిగయ్య, మజ్జిగ రామాంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, రామయ్య, జనార్ధన్, నరసమ్మ, సరోజ, రూతమ్మ, శకుంతల పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిక్కా రెడ్డి

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజాశక్తి - ఆలూరు

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరులో పంట పొలాలను సిపిఐ బృందం పర్యటించి పరిశీలించింది. రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాలు కురవకపోవడంతో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు మొలక దశలోనే ఎండిపోతున్నాయని తెలిపారు. గతేడాది పత్తి, మిరపకు ధర బాగుండడంతో ఈ ఏడాది పశ్చిమ ప్రాంతంలో పత్తి, మిరప ఎక్కువగా సాగు చేశారని చెప్పారు. రైతులు నష్టపోతున్నారని, ఇప్పటికే రైతులు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు. శాఖాధికారులు జిల్లావ్యాప్తంగా పంటలను పరిశీలించి, ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.భూపేష్, మండల కార్యదర్శి పి.రామాంజనేయులు, రైతు సంఘం తాలూకా నాయకులు చంద్రకాంత్ రెడ్డి, హోతూరప్ప, ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు శివ, మొలగవల్లి గ్రామ కార్యదర్శి రంగన్న, ఓబులేసు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్

- ఎన్‌టిఆర్ రూ.100 నాణెం హర్షణీయం : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవమని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ రూ.100 నాణెం గోడపత్రికను ప్రదర్శించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన శకపురుషుడని కొనియాడారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా రాష్ట్రపతి భవన్‌లో రూ.100 ఎన్‌టిఆర్ స్మారక నాణేన్ని విడుదల చేయడం హర్షణీయమని తెలిపారు. కాంగ్రెస్‌కు తిరుగులేని కాలంలో తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పార్టీని స్థాపించారని చెప్పారు. పార్టీలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చోటు కల్పించి 9 నెలల్లో అధికారం చేపట్టారని తెలిపారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి ప్రతిపక్షాలను సంఘటితం చేసి నేషనల్ ఫ్రంట్ ద్వారా వీపీ.సింగ్‌ను ప్రధానమంత్రి గద్దెపై కూర్చోబెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కురువ సాధికారిక కమిటీ కర్నూలు పార్లమెంట్ సభ్యులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఎన్‌టిఆర్, ఎన్‌బికె ఫ్యాన్స్ సేవా సమితి పట్టణ అధ్యక్షులు రోజా ఆర్ట్స్ హుస్సేని, రుద్రాక్షల రంగన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, మేటీ వలీ బాష, గోరా బాష, మహబూబ్ బాష, ఆఫ్గాన్ వలీ బాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సప్లయర్స్ బంగారప్ప, కంపాడు చిన్న రంగన్న, పందికోన సురేష్, జాలవాడి ఏసన్న పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు సేవలు చిరస్మరణీయమని నాయకులు తెలిపారు. నాణేన్ని విడుదల చేయడంతో పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసుకొని సంబరాలు చేసుకునానరు. టిడిపి పట్టణ నాయకులు కొండయ్య చౌదరి, రంగస్వామి గౌడ్, కలీముల్లా, దయాసాగర్, రాందాస్ గౌడ్, తురేగల్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

హాజీరాబీ కుటుంబనికి న్యాయం చేయాలి : ఉమ్మి సలీమ్

ప్రజాశక్తి - ఆదోని

'ఒక్క ఛాన్స్' అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం, మైనారిటీలకు న్యాయం చేయడం లేదని, మైనార్టీ బాలిక అత్యాచారం, హత్యకు గురైనా ఎందుకు చర్యలు తీసుకోలేదని, హాజీరాబీ హంతకులకు ఉరిశిక్ష వేయాలని ముస్లిం, మైనారిటీ నాయకులు ఉమ్మి సలీమ్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మహిళలతో కలిసి నిరసన చేపట్టారు. డివిజన్‌లోని గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామంలో మైనార్టీ బాలిక హాజీరాబీపై మూడేళ్ల క్రితం అత్యాచారం చేసి హత్య చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు దీనిపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అప్పట్లో అక్కడ ఎస్ఐగా ఉన్న హనుమంతు రెడ్డి కేసును పక్కదారి పట్టించారన్నారు. ఎస్ఐ హనుమంతు రెడ్డిని సస్పెండ్ చేయాలని, హంతకులకు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళలు సలీం ఆధ్వర్యంలో గాజులు, చీరలను జగన్ చిత్రపటానికి అందజేసి హాజీరాబీకి న్యాయం చేయాలని కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

నందవరాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- జిల్లా ఉపాధ్యక్షులు మాధవ రావు దేశాయి

ప్రజాశక్తి - నందవరం

వర్షాల్లేక పంటలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం నందవరం మండలాన్ని కరువుగా ప్రకటించాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జీ మాధవరావు దేశాయి కోరారు. సోమవారం నందవరంలో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా వ్యవసాయాన్ని నమ్ముకొని పంటలు సాగు చేసిన రైతులకు వర్షాల్లేక కన్నీళ్లే మిగిలాయని తెలిపారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెబుతున్న వైసిపి హయాంలో మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం పంటలను పరిశీలించిన దాఖలాలు కూడా లేవని విమర్శించారు. చంద్రబాబు బాబు ముఖ్యమంత్రిగా ఉంటే వర్షాలు రావన్న జగన్‌కు మరి ఇప్పుడు వర్షాల్లేక రైతులు ఇబ్బంది పడుతున్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. అన్నింటికీ బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి జగన్ వర్షాన్ని కూడా బటన్ నొక్కి రప్పించాలని కోరారు. ఇప్పటికే ఒక్కో రైతు అప్పులు తెచ్చి ఎకరాకు రూ.15 వేలు ఖర్చు చేశారని తెలిపారు. ఎద్దుల బాడుగ, కూలి ఖర్చులు కలిపితే రూ.20 వేలు ఖర్చు చేశారని చెప్పారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.20 వేలు పరిహారం అందించాలని కోరారు. పంట రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలిచ్చి, రబీ సాగుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో సబ్సిడీ కింద రైతులకు విత్తనాలు, పని ముట్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. టిడిపి కార్యకర్తలు మల్లికార్జున, వెంకటేష్, శ్రీనివాసులు, చాంద్, వలీ, గొల్ల వెంకటేష్, పంపయ్య, కొత్తపల్లి వీరేష్ గౌడ్, నరసింహులు, ముత్తరాజు, అంజి, ఆనంద్, వడిగిరి నరసింహులు పాల్గొన్నారు.

కాయలు లేని పత్తి మొక్కను చూపిస్తున్న మాధవ రావు దేశాయి

ఒట్టిపోయిన పొలాలు..

- మహానంది మండలంలో 4750 ఎకరాల్లో పడని విత్తనం
- ప్రశ్నార్థకంగా ఖరీఫ్ పంటల సాగు - వర్షాల కోసం రైతన్న ఎదురు చూపులు

విత్తనం వేయకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న పొలం

ప్రజాశక్తి - మహానంది

ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగుపై రైతన్నలు భయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఖరీఫ్ కష్టాలు రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆగస్టు ఆఖరికి వస్తున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో భూములు పంటల సాగుకు నోచుకోలేదు. మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు ప్రారంభంలో కురిసిన వర్షాలకు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మరికొందరు రైతులు విత్తనాలు వేయకుండా వర్షాల కోసం ఎదురు చూపులు చూస్తుండడంతో పొలాలు ఒట్టిపోయి ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రధానంగా మొక్కజొన్న, అరటి, పత్తి, వరి, మునగ, మినుము తదితర పంటలను రైతులు సాగు చేస్తారు. మండలంలో 13 గ్రామాలు ఉన్నాయి. జులైలో కురిసిన వర్షాలకు మసీదుపురం, తమ్మడపల్లి, నందిపల్లె, గాజులపల్లె గ్రామాల్లో రైతులు మొక్కజొన్న 625 ఎకరాలు, మినుము 375 ఎకరాలు, పసుపు 125 ఎకరాలు, వరి 4 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఆ తర్వాత నుండి వర్షాలు జాడ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. మిగతా 7 గ్రామాల్లో రైతులు పొలాల్లో 4750 ఎకరాల్లో పంటలు సాగు చేయలేదు. ఈ ఏడాది మే నెలలో కురిసిన వర్షాల కారణంగా రైతన్నలు పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకులు పడిన వెంటనే విత్తనాలు వేయాలన్న సంకల్పంతో అప్పటికే విత్తనాలను అప్పులు చేసి తెచ్చి పెట్టుకున్నారు. కొందరు రైతులు ఆనవాయితీగా చేర్పులు మార్పులు చేసుకుని పంటలు సాగు చేస్తారు. అయితే ఆదిలోనే వర్షాలు లేక రైతన్నకు కష్టాలు మొదలయ్యాయి. గత సంవత్సరం ఈ సమయంకల్లా మండలంలో రైతులు విత్తనాలు వేయడంతోపాటు వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతూ ఉండేవారు. విత్తనాలు మొలకలెత్తి సుమారు నెల పైరు సాగులో ఉండేదని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది మాత్రం ప్రతిరోజు సాయంత్రం సమయంలో మేఘాలు ఊరిస్తూ వీస్తున్న గాలులకు రైతన్నలు వర్షాలు పడుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. వర్షాలు మాత్రం పడకపోవడంతో నిరాశ చెందుతున్నారు. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్న కారు రైతులు పొలాలకు కౌలుకు తీసుకుని ముందుగానే గుత్తలు చెల్లించారు. సకాలంలో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు ఖరీఫ్ సాగులో వేసే విత్తనాలు మొలకెత్తే సమయం మించిపోతుందని రైతుల ఆందోళన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలో ప్రతి ఏటా రుతుపవనాలు రావాల్సి ఉంది. కానీ ఈ సంవత్సరం ఇంతవరకు రాకపోవడంతో రైతులు వారి నమ్మకం మేరకు వర్షాలు కురవాలని ఆయా గ్రామాల్లో అనేక పూజలు చేస్తున్నారు. ఈ నెల చివరికైనా ఆ వర్షం కురుస్తుందని ఆశించిన రైతన్నలకు నిరాశే ఎదురవుతోంది. ఏదేమైనప్పటికీ ప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. రబీ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం ఉచితంగా అందజేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వారికి గ్రీన్ సిగ్నల్..?

- వైసిపిలో ఆరుగురికి టికెట్ ఖరారయినట్లు ప్రచారం
- సామాజిక మాధ్యమాల్లో జాబితా చక్కర్లు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వారికి వైసిపి తరపున టికెట్ ఖరారు అయిందా..? అవుననే అంటోంది సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఓ జాబితా. ఆ జాబితా ప్రకారం ఉమ్మడి జిల్లా నుండి ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పోటీకి గ్రీన్ సిగ్నల్ పడినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది...

ఏపిలో 175 శాసనసభ స్థానాలలో నిర్వహించిన సర్వేలో సిట్టింగ్, ఎమ్మెల్యేలలో ప్రజల మన్ననలను పొంది మరోసారి గెలిచే అవకాశాలు ఉన్న 75 మందితో తొలి జాబితా సిద్ధం అయినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ 75 స్థానాల్లో రాష్ట్ర మంత్రులతో పాటు తొలి కేబినెట్‌లో మంత్రులుగా పని చేసిన వారు ఉన్నారు. అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, కొత్త ముఖాలు కూడా ఆ జాబితాలో ఉన్నాయన్న చర్చ విస్తృతంగా సాగుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తాజా తొలి జాబితా ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 శాసనసభా నియోజక వర్గాలు ఉండగా వాటిలో 6 నియోజక వర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లు ఆ 75 మంది పేర్ల జాబితాలో ఉన్నాయి. అందులో భాగంగా డోన్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణిరెడ్డి పేర్లు వెల్లడవుతున్నాయి. ఎమ్మిగనూరు నుంచి చెన్నకేశవరెడ్డి, మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, ఆదోని నుంచి సాయి ప్రసాద్ రెడ్డి పేర్లు ఖరారైనట్లు వైరల్ అవుతున్న జాబితా మూలంగా చర్చ సాగుతోంది. మొత్తంగా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 75 మంది జాబితాపై అధికార పార్టీ నేతలంతా కూడా చర్చలు చేసుకుంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధికార పార్టీ ఆరుస్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు వీరేనంటూ జాబితాలో పేర్లు వెల్లడించగా వాటి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. సీనియర్లకు ఎలాగూ టిక్కెట్లు రావడం ఖాయమని వారి అభిమానులు పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కాకపోతే పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ఎవరికి టిక్కెట్ వరిస్తుందోనన్న ఉత్కంఠ అందరిలో ఉండేది. వీటితో పాటు మిగిలిన నియోజక వర్గాల్లో గ్రూపుల గోల అధికంగా ఉంది. ముఖ్యంగా దళిత నియోజకవర్గాలైన కోడుమూరులో ఇదే పరిస్థితి ఉండగా, నందికొట్కూరులోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక కర్నూలులో కూడా అటువంటి పరిస్థితే ఉంది. దీంతో ఆయా చోట్ల సిట్టింగ్‌లకు టిక్కెట్లు దక్కుతాయో లేదోనన్న దానిపై అధికార వైసిపి వర్గాల్లోనే ఉత్కంఠ నెలకొంది. అయితే కర్నూలు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు. అయితే కొందరు నాయకులతో ఆయనకి పొసగకపోవడం, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డికి, ఆయనకు గ్రూపు గోల ఉండటంతో అక్కడ తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందోనని అక్కడి నాయకులు ఎదురు చూస్తున్నారు.

విద్యా దీవెనను సద్వినియోగించుకోవాలి

- విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రు. 24.52 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న విద్యా దీవెనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తెలిపారు. జగనన్న విద్యా దీవెన కింద ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికానికి 34,879 మంది విద్యార్థులకు సంబంధించి 31,494 మంది తల్లుల ఖాతాల్లో రు. 24.52 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. సోమవారం రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా నగరి బహిరంగ వేదిక నుంచి జగనన్న విద్యా దీవెన పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 680.44 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమాన్నిముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. నంద్యాల తకలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జగనన్న విద్యా దీవెన వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా, సంక్షేమ శాఖ డిడి చింతామణి, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 5,981 మంది విద్యార్థుల తల్లులకు రూ.4.16 కోట్లు, బనగానపల్లిలో 6,238 మంది విద్యార్థుల తల్లులకు రూ.4.36 కోట్లు, డోన్‌లో 5,002 మంది విద్యార్థుల తల్లులకు రూ.3.39 కోట్లు, నందికొట్కూర్‌లో 5,316 మంది విద్యార్థుల తల్లులకు ర.3.54 కోట్లు, నంద్యాలలో 5,896 మంది విద్యార్థుల తల్లులకు రూ.4.60 కోట్లు, పాణ్యంలో 1,803 మంది విద్యార్థుల తల్లులకు రూ.1.29 కోట్లు, శ్రీశైలంలో 4,643 మంది విద్యార్థుల తల్లులకు రూ.3.14 కోట్లు నేరుగా జమ చేశామని వివరించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లులకు మెగా చెక్కును అందజేశారు.

విద్యుత్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్
- జిల్లా వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల త్యాగాలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షతన జరిగింది. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడారు. 2000 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మీద రూ. 750 కోట్లు విద్యుత్ భారం మోపారని, ఆ భారాలను మోయలేక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఆ నేపథ్యంలో సిపిఎం ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపునకు లక్షలాదిమంది వచ్చారని తెలిపారు. చంద్రబాబు నాయుడు విద్యుత్ బారాలు తగ్గించకుండా హైదరాబాద్ బషీర్ బాగ్ దగ్గర కాల్పులు జరిపించి, లాఠీలతో కొట్టించి బాష్పవాయువు ప్రయోగించారని అన్నారు. కాల్పుల్లో సిపిఎం నాయకులు కామ్రేడ్స్ రామకృష్ణ, విష్ణువర్దన్ రెడ్డి, బాలస్వామి అమరులైనారని అన్నారు. వందలాదిమంది కార్యకర్తలకు లాఠీ ఛార్జికి గురయ్యారని తెలిపారు. ఆ ఉద్యమంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2002లో కూలిపోయిందన్నారు. తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆయన ఉన్నంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా రైతులకు, దళితులకు ఉచిత కరెంటు ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పుడు ఆయన వారసుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలపై రూ. 10 వేల కోట్లు విద్యుత్ బారాలు మోపారని అన్నారు. దళితులకు ఉచిత కరెంటు తీసేశారని, రైతులకు 9 గంటలు పగలు ఉచిత కరెంటు ఇస్తానని చెప్పి మాట మార్చారని తెలిపారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజల మీద ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలను (మిగతా 6వ పేజీలో..)

సుబ్బయ్యను పరామర్శిస్తున్న మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

ఫొటోగ్రాఫర్‌కు బిసి పరామర్శ

ప్రజాశక్తి - బనగానపల్లె : కోవెలకుంట్ల పట్టణానికి చెందిన తేజ ఫొటో స్టూడియో యజమాని సుబ్బయ్య మోటార్ సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నంద్యాలలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. సోమవారం విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆసుపత్రికి వెళ్లి సుబ్బయ్యను పరామర్శించారు. చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

4 గ్రామాల్లో భూ సర్వే పూర్తి

ప్రజాశక్తి - రుద్రవరం : మండల పరిధిలోని నాలుగు గ్రామాలలో భూ సర్వే పూర్తయిందని, వచ్చే నెలలో మరో నాలుగు గ్రామాలలో భూ సర్వే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు భూ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ మహబూబ్ బాష తెలిపారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో టి లింగందిన్నె, శ్రీరంగాపురం, మందలూరు, చిలకలూరు గ్రామాలలో వీఆర్వోలు సర్వేయర్ల సహకారంతో భూ సర్వే పారదర్శకంగా పూర్తి చేశామని, రికార్డులను ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు.

జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో ఆళ్లగడ్డ క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ఆళ్లగడ్డ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నంద్యాలలోని ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్లో అండర్-12 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆళ్లగడ్డ విశ్వశాంతి స్కూల్ జట్టు ఫైనల్లో ఎస్‌డిఆర వరల్డ్ స్కూల్ జట్టుతో తలపడి 16-14 రెండు పాయింట్లు తేడాతో రెండవ స్థానాన్ని (రన్నర్) సాధించింది. కార్యక్రమంలో ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ వెంకటేష్, ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ కోచ్ సుబ్బరాయుడు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ భూముల చట్ట సవరణ

ఆర్డినెన్స్ రద్దు చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అసైన్మెంట్ భూముల చట్ట సవరణ ఆర్డినెన్స్ పేదలకు నష్టదాయకమని, దానిని వెంటనే రద్దు చేయాలని, భూమిలేని పేదలకు భూములు పంచాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలోని సిపిఎం కార్యాలయంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అసైన్మెంట్ భూముల చట్ట సవరణ ఆర్డినెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యకాసం జిల్లా కోశాధికారి ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.రమేష్ కుమార్, ఏ.రాజశేఖర్, దళిత బహుజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న, క్రిస్టియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈ జానయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్కు మాట్లాడారు. పేదలకు ఆర్థికంగా, సామాజికంగా న్యాయం జరగాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు 1955 నుండి దున్నేవాడిదే భూమి అని, భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం వల్ల నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 52 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేశారన్నారు. అందులో 25 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయిందని, గతంలో పంచిన భూమి గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాముల చేతిలోకి వెళ్లిందన్నారు. ఇటువంటి పరిస్థితిలో ఆందోళన చేయడం వల్ల అసైన్మెంట్ భూమి కొనడం, అమ్మడం జరగకుండా పిఓటి యాక్ట్ తీసుకువచ్చారని, కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం చట్టసవరణ చేసి భూములు పేదలకు దక్కకుండా భూస్వాములకు లాభపడేలా సవరణ చేయడం అన్యాయమన్నారు. దానిని వెంటనే విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న వేలాది ఎకరాల మిగులు భూములను తక్షణమే భూమి లేని పేదలకు పంచాలని, ప్రస్తుత చట్టం ప్రకారం పేదల భూములు వారికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తించిన అసైన్మెంట్ భూమిని, లబ్ధిదారుల లిస్టును బహిరంగంగా ఎమ్మార్వో ఆఫీస్ ముందు, సచివాలయం ముందు నోటీస్ బోర్డులో బహిర్గత పరచాలన్నారు. లేని పక్షంలో దళిత, గిరిజన ఇతర పేదలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో పాటు ప్రభుత్వ భూముల్లో దిగి పేదలకు పంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, వీరభద్రుడు, కరిముల్లా, రాజేశ్వరి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి సుధాకర్

కరువు పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- రైతు సంఘం నాయకులకు జాయింట్ కలెక్టర్ హామీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో ఏర్పడ్డ వర్షభావ పరిస్థితులు, కరువు ఛాయాల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ రైతు సంఘం నాయకులకు హామీనిచ్చారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే జిల్లా వ్యవసాయ అధికారులను పిలిచి త్వరగా ఈ క్రాప్ నమోదు చేయాలని ఆదేశించారు. వర్షపాతం నమోదు వివరాలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి కరువు పరిస్థితులను తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడులు జిల్లాలో నెలకొన్న రైతు సమస్యలను జెసికి వివరించారు. జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ సీజన్లో రైతాంగం వేసిన మొక్కజొన్న, పత్తి, మినుము, కంది, కొర్ర, వివిధ రకాల పండ్ల తోటలు తీవ్రంగా ఎండిపోతున్నాయని, తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొవాలని కోరారు. ఎండిపోతున్న పంటలను పరిశీలించి, తీవ్రంగా రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బోరు బావుల్లో కూడా నీళ్ల ఇంకిపోతున్నాయని, అరకొర ఉన్న నీళ్లను పొలాలకు ఉపయోగించుకుందామనుకుంటే కరెంటు సక్రమంగా ఉండడం లేదని, తద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. సాగునీటి ప్రాజెక్ట కాలువల ద్వారా నీళ్ల వదిలినా చివరి భూముల వరకు చేరడం లేదన్నారు. వేసిన పంటలకు కూడా సాగునీటి ప్రాజెక్టుల వల్ల సాగునీరు వస్తుందో రాదోనని అయోమయంలో రైతాంగం ఉన్నారని తెలిపారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని వర్షాభావం వల్ల ఎండిపోతున్న ఖరీఫ్ పంటలను జిల్లా అధికారులు పరిశీలించాలని, పంటలు తొలగించకముందే ఈ క్రాప్ నమోదు చేసి నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని, బీమా వర్తింపచేయాలని, ఖరీఫ్ పంట రుణాలను రద్దు చేయాలని, రబీకిఉచితంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని, కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

జెసికి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

రామలక్ష్మి కొట్టాలలో కార్డన్‌సెర్చ్ సోదాలు

- 42 మోటర్ సైకిల్లు, ట్రాక్టర్, బొలెరో స్వాధీనం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని రామలక్ష్మి కొట్టాలలో సోమవారం తెల్లవారుజామున డిఎస్‌పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్లోని నలుగురు సిఐలు, ఎనిమిది మంది ఎస్ఐలు, 100 మంది సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ సోదాలు నిర్వహించారు. గ్రామం అంతా పోలీసులు పరిశీలించారు. పత్రాలు సరిగా లేని 42 టూ వీలర్స్, ఒక ట్రాక్టర్, ఒక బొలెరో వాహనం, ఒక బల్లెంతో పాటు అనుమానితులుగా ఉన్న ఇద్దరు మట్కా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ సోదాలు నిర్వహించామన్నారు. ఎవరైనా ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

స్కూల్ వెనకభాగంలోనే రహదారి వేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలో ఎపి మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్‌లకు రహదారి వెనక భాగాన వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం నంద్యాలలో జరిగిన స్పందన కార్యక్రమంలో జెసికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాలేరు ప్రాజెక్ట్ కాలువకు ఆనుకొని 10 మీటర్ల దూరంలో స్కూల్‌కు ముందుభాగాన రోడ్డు వేస్తే బస్ రావడానికి, పోవడానికి వీలుండదని తెలిపారు. వంద సంవత్సరాలైనా రోడ్డు పగిలిపోకుండా ఉండాలంటే స్కూల్ వెనక బాగానే వేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమార్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన న్యాయవాది

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : కృష్ణాజిల్లా ఏలూరు చింతలపూడి ప్రాంతంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నంద్యాల ప్రముఖ న్యాయవాది, టిడిపి నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటుకాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, మండ్ల గుర్రప్ప, జూనియర్ న్యాయవాదులు, టిటిఆర్ అసోసియేట్ సభ్యులు ఉన్నారు. నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యకలాపాల గురించి చర్చించారు.

చింతలపూడి వద్ద నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి

పోలీసు స్పందనకు 140 ఫిర్యాదులు

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని స్థానికబొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహిఒచిన స్పందనకు 140 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ కే రవి రెడ్డి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్య లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు, అత్తరింటి వేధింపులు ఉన్నాయి.

సమస్యను ఫోన్/వాట్సాప్ ద్వారా తెలుపొచ్చు

నంద్యాల జిల్లా ప్రజలకు తెలియజేయడం ఏమనగా పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, సెంట్రల్ కంప్లైంట్ సెల్ (సీసీఎ) గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్‌కు ఫోన్ చేసి గాని లేదా సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయవచ్చునని ఎస్పి తెలిపారు. జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి. వెంకట రాముడు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ జె.వి సంతోష్ పాల్గొన్నారు.

సమరభేరిని జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఈనెల 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సిపిఎం సమరభేరిని జయప్రదం చేయాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి అర్.ఈశ్వరయ్య కోరారు. సోమవారం బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామం శ్రీ లక్ష్మీనరసింహ మద్దిలేటి స్వామి ముఖ ద్వారం దగ్గర సమర భేరి వాల్‌పోస్టర్లను ఆర్.ఎస్.రంగాపురం గ్రామ పార్టీ నాయకులు ఎస్. రహమతుల్లా అధ్యక్షతన విడుదల చేశారు. అనంతరం అర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ మండల కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ ఒకటిన గ్రామ సచివాలయాల ముందు, 4న తహశీల్దార్ కార్యాలయం ముందు జరుగు ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం అర్.యస్. గ్రామ నాయకులు కె.రా ముడు,శ్రీనివాసులు, పి.మల్లికార్జున,బాలు,లక్ష్మన్న,చంద్ర, బ్రహ్మయ్య, రాజా, రామంజి, మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

డోన్‌లో ఆహా క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

ఆహా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్

సెల్ఫ్ హెల్ప్‌గ్రూపులకు టౌన్‌లెవల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాతబస్టాండులో ఏర్పాటు ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్లను డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని సెల్ఫ్‌హె ల్ప్ గ్రూపు సభ్యులకు స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్నావడ్డి, వైఎస్ఆర్ చేయూత పథకాలు అందజేస్తుందన్నారు. దాంతో పాటు స్వయం ఉపాధిని ప్రోత్సహించుటలో భాగంగా సూక్ష్మస్థాయి జీవనోపాధి యూనిట్లను సంఘ సభ్యులు స్థాపించడానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని మెప్మా అందిస్తుందన్నారు. పట్టణాలలో అనేక మంది సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు సభ్యులు ఆహార ఉత్పత్తుల రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంఘ సభ్యుల ద్వారా ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించడానికి, పట్టణాలలో టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రులు, బస్సు స్టాండులు, రైల్వే స్టేషన్ వంటి ప్రముఖ ప్రదేశాలలో ఆహా...క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఆహా క్యాంటీన్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన ఆహార ప్యాకెట్లను అవసరమైన వారికి సరఫరా చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్లు కె.హరికిషన్, జాకీర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా సిఇఒ సుజాత ఆర్‌పిలు హాజరయ్యారు.

వైసిపితో ఒరిగిందేమీ లేదు : టిడిపి

ప్రజాశక్తి - పగిడ్యాల

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వంతో ఈ నాలుగేళ్లలో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని టిడిపి రాష్ట్ర అధికార కార్యదర్శి గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన నుంచి రాష్ట్ర అప్పులు పెంచడం, మహిళలు, దళితులపై దాడులు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి భవిష్యత్తు గ్యారెంటీ పథకం కింద నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టబోతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, కుమ్మరి గోవిందు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణానికి చెందిన సేగోహరి భార్య సేగో అరుణ తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమెకు వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికింద రూ.2.80 లక్షల చెక్కును సోమవారం అందజేశారు. డోన్ వైసిపి పట్టణ కార్యాలయంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ ఆధ్వర్యంలో ఈ చెక్కును అరుణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ రఫి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో సిఎం సహాయ నిధికింద అనారోగ్యంతో బాధపడే వారందరికీ ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా సేగో అరుణకు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. మంత్రి సహకారంతో డోన్ పట్టణ అభివృద్ధితోపాటు అనేక సహాయ , సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి వైఎస్ఆర్.రఫి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్ వైసిపి నాయకులు ఆర్ఇ.రాజ వర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న వైఎస్ఆర్ రఫి

విద్యుత్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

(5వ పేజీ తరువాయి..) దోచుకుతింటున్నారని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పట్టణాలలో, గ్రామాలలో ఈ నెల 30, 31న ప్రజల దగ్గర సంతకాల సేకరణ, సెప్టెంబర్ 1న అన్ని సచివాలయాల ముందు ధర్నా, 3న నిరుద్యోగ సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం, 4న అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజలందరూ మద్దతిచ్చి పాల్గొనాలని కోరారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకుడు తోటమద్దులు, జిల్లా నాయకులు మస్తాన్‌వలి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రాజశేఖర్, సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కెఎండి గౌస్, వెంకట లింగం, డి.లక్ష్మణ్, పట్టణ నాయకులు ఓ.లక్ష్మణ్, శివ, జైలాన్, హరి, కృష్ణ, కిరణ్, మార్కు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు:** నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు కోరల్లో చిక్కుకోకుండా కాపాడిన మహత్తరమైన ఉద్యమం బషీర్‌బాగ్ ఉద్యమం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, సీనియర్ నాయకులు ఎం. రజాక్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ఎ ధనుంజయ మీటింగ్ హాల్ నందు బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల 23వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు చార్జీల పెంపుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం చంద్రబాబు కర్కశత్వానికి నిజరూపం అన్నారు. నేడూ రాష్ట్ర ప్రభుత్వం మరో మారు ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ పాత్రికేయులు కే జోసెఫ్ చంద్రశేఖర్, సిపిఎం నాయ కులు మా బాష, డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, రోషన్ వలి, గణపతి, సామేలు, శ్రీనివాసులు,అతావుల్లా, కలీముల్లా, ఖాదర్,రజ్వి, ఉమ్మర్,రెడ్డి, జబివుల్ల,తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి ,బాల స్వాముల 23వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, పి పకీర్ సాహెబ్, గోపాలకృష్ జోహార్లు అర్పించారు. స్థానిక భరత్ కాంప్లెక్స్‌లో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతి పడుతుందని వారు హెచ్చరించారు. సిపిఎం నాయకులు ఎస్ బాలయ్య, టి ఓబులేసు, వీ ఆంజనేయులు, సి నాగన్న ,మహిళా సంఘం నాయకులు సాజిదాబి, బిబి, సిఐటియు నాయకులు నరసింహులు, ఏసన్న ,రామిరెడ్డి, మా బాష తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు:** విద్యుత్ పోరాటంలో అమరులకు సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు నాగమోహన్, తాళ్ల శ్రీనివాసులు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. **పాములపాడు :** బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాముల 23వ వర్ధంతిని మండలంలోని లింగాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, రవణమ్మ, బాల యేసు, ఆనంద్ గౌడ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు అధ్యక్షతన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై ఎల్లయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి బి.సంజీవ నాయుడు విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను నియంత్రించి, విద్యుత్ చార్జీలను తగ్గించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మధు శేఖర్, సిఐటియు నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, సోమ నాయుడు, రాజబాబు, వెంకటరమణ, జాకీర్ హుస్సేన్, నాగరాజు, కలాం పాల్గొన్నారు.

ఆత్మకూరు : మాట్లాడుతున్న నాయకులు

నందికొట్కూరు టౌన్ : అమరులకు నివాళ్లి అర్పిస్తున్న ఎం. నాగేశ్వర రావు, నాయకులు

పాములపాడు : అమరుల చిత్రపటాలకు నివాళ్లి అర్పిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించేందుకు కృషి : చైర్మన్

ప్రజాశక్తి -ఆత్మకూర్

కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా అన్నారు. సోమవారం నాడు అన్న క్యాంటీన్ నందు సాధారణ సమావేశం చైర్మన్ డాక్టర్ ఆసియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 11 అంశాలకు సంబంధించిన అజెండాలను పై సభ్యులు చర్చించారు. బస్టాండ్ ఫీజుకు సంబంధించిన కాంట్రాక్టర్ తనకు గిట్టుబాటు కాలేదన్న చెల్లించిన డిపాజిట్లు వెనక్కి ఇవ్వాలని పెట్టిన అజెండా విషయాన్ని సభ్యులు వాయిదా వేశారు. అభివృద్ధికి సంబంధించిన చర్చలు జరిపి ఆమోదించారు. తాగునీటి సమస్యపై, కేజీ రోడ్డుపై ఉన్న వీధి దీపాలు, మరణించిన ఔట్సోర్సింగ్ సిబ్బందికి పరిహారం, తదితర విషయాలపై చర్చించి వాటిని ఆమోదిం చారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రాజగోపాల్, పువ్వాడి దివ్య, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, మార్పో తుల విజయ్, కో ఆప్షన్ సభ్యుడు రషీద్, తిరుపమయ్య, కౌన్సిలర్లు ప్రకాష్ రావు, రంగస్వామి, సుల్తాన్, పాణ్యం పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

మేనిఫెస్టోను ఇంటింటికి వివరించాలి : బుడ్డా

ప్రజాశక్తి - వెలుగోడు

టిడిపి మేనిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సూచించారు. సోమవారం వేల్పనూరు గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీపై నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక కార్యకర్త టిడిపి ప్రవేశపెట్టబోయె పథకాలు ఒకరికి అర్థమయ్యే విధంగా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనేతలు, క్లస్టర్లు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కన్వీనర్లు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. ఆళ్ళగడ్డ మున్సిపాలిటి 3వ సచివాలయం పరిధిలోని పడకండ్ల గ్రామంలో ఎమ్మెల్యే గంగుల 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓ వైపు జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని వివరిస్తూ.. మరోవైపున స్థానికంగా ప్రజలు చెబుతున్న సమస్యలను ఓపికగా వింటూ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైకాపా అధ్యక్షులు ఉపాధ్యక్షులు బసాపురం సలాం, పడకండ్ల నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి, నీలకంఠేశ్వర రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

వైసిపి నేతలు ఇసుక దోపిడీ : టిడిపి

ఇసుక డంపు వద్ద నిరసన తెలియజేస్తున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



ప్రజాశక్తి-డోన్

రాష్ట్రంలో వైసిపి నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ మైనింగ్ లపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం డోన్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఇసుక డంపింగ్ యార్డ్ నందు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ,టిడిపి నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశంపార్టీ హయాములో ఇసుక ఉచితంగా ఇచ్చే పరిస్థితి నుండి నేడు జగనన్న కాలనీలకు ఇస్తున్న ఇసుక స్టాక్ పాయింట్ అని చెబుతూ డోన్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఆర్థికమంత్రి బుగ్గన అక్రమంగా ఇసుకను అమ్ముకుం టున్నారని ఆరోపించారు. జెపి వెంచర్‌కు కాంట్రాక్టు మే 13వ తేదీకి ముగిసినా నేటికీ అక్రమంగా ఇసుకను చేతి రాత రసీదులు ఇచ్చి ప్రభుత్వాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఇసుక దోపిడీ చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామ సుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,రైతు కమిటీ ఉపాధ్యక్షులు సత్యం పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్

ప్రజాశక్తి-నందికొట్కూర్ టౌన్

కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కు నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో కౌన్సిల్ సభ్యులు వార్డు సమస్యలను చైర్మన్, కమిషనర్ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి అర్షపోగు ప్రశాంతి, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిఈఈ నాయబ్ రసూల్, టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య, ఆర్వో విజయలక్ష్మి, మెప్మా సియంయం శాంత కుమారి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

గూడెం సమస్యలు పరిష్కరించాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంకాలమ్మ గూడెం నందు చెంచుల సమస్యలను పరిష్కరిం చాలని నంద్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం మాట్లాడుతూ అంకాలమ్మ గూడెంలో 40 సంవత్సరాలనుండి ఇక్కడ నివాసం ఉంటున్నారని, అధికారులు ఇప్పటి వరకు వారిని గుర్తించినది లేదన్నారు. అధికారులు కానీ, ఐటిడిఏ పిఓ కాని సందర్శించిన పాపాన పోలేదన్నారు. గూడెంలో తాగునీరు, మరుగుదొడ్లు కనీస మౌలిక సదుపాయాలు లేవని పేర్కొన్నారు. అంకాలమ్మ గూడెంకు మౌలిక సదుపాయలు కల్పించి, ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం జాయింట్ కలెక్టర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణమ్మ, అచ్చమ్మ,ఆవులమ్మ పలువురు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న చెంచులు

గురుకుల బాలికల హాస్టల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

బాలికలకు అవగాహన కల్పించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి-డోన్ :

సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ తంగమణి

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు డోన్ పట్టణ సమీపంలోని గురుకుల పాఠశాల బాలికల హాస్టల్ ను సోమవారం డోన్‌సీనియర్ సివిల్ జడ్జి జస్టిస్ ఎస్.తంగమణి సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాల పట్ల విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, విద్యాహక్కు చట్టం, మహిళలకు హెల్ప్ లైన్ గురించి, 1091 1098 గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్.నరసింహుడు, ఎంఎల్ఎస్‌సి సిబ్బంది సరిత హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ(58) అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో ఆళ్లగడ్డ నుంచి కడప వైపు వెళ్ళే జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సుమారు 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ మృతి చెందింది. మృతి చెందిన మహిళ ఎడమ చేతిపై శిరీష అనే పచ్చబొట్టు ఉందని, మహిళ వంగపూత రంగు జాకెట్, వంగ పూత, తెలుపు రంగు గల చీర ధరించిందని తెలిపారు. మహిళ చాగల మర్రిలో బిక్షాటన చేస్తూ ఎక్కడపడితే అక్కడ ఉండేదని తెలిసిందన్నారు. సమాచారం తెలిస్తే కింది నెంబర్లకు 9121101166 (ఆళ్లగడ్డ రూరల్ సీఐ), 9121101168(చాగలమర్రి ఎస్సై)లకు తెలియజేయాలన్నారు.

నేత్రాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నేత్రాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి దీపా నాగవేణి సిహెచ్వో బాలకృష్ణ, ఆఫ్తాల్ మిక్ వైద్యులు షేక్షావలి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల నందు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణా భాయి ఆధ్వర్యంలో 38వ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేత్రాల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి నేత్రాల పట్ల జాగ్రత్త అవసరమని తెలిపారు.

మాట్లాడుతున్న దృశ్యం

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.25/2021

1) గంగవరం మహేశ్వరమ్మ @ చెవ్వా పరమేశ్వరమ్మ, వయస్సు 66 సం॥లు,
W/o. గంగవరం రామ తులసీశ్వర్ రెడ్డి, హిందూ, హౌస్ వైఫ్
R/o. గువ్వంపాడు విలేజ్ @ మహానంది మండల్, నంద్యాల జిల్లా.
2) అయ్యలూరు మల్లమ్మ @ చెవ్వా మల్లమ్మ, వయసు 70 సం॥లు,
W/o. అయ్యలూరు నాగ బాసిరెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o. చాబోలు పోస్ట్ & విలేజ్,
నంద్యాల మండల్ & జిల్లా. ...వాదులు

Vs

D1: కాకనూర్ రామేశ్వరమ్మ @ చెవ్వా రామేశ్వరమ్మ, వయస్సు 74 సం॥లు,
W/o. లేట్ కాకనూర్ శివ రామిరెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o మసీదుపురం విలేజ్, మహానంది మండల్, నంద్యాల జిల్లా.
D6: చెవ్వా రేవతి, వయసు 24 సంవత్సరాలు
D/o. లేట్ దూర్గ పార్వతీశ్వర్ రెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o. దీబగుంట్ల పోస్ట్ & విలేజ్, గోస్పాడు మండల్, నంద్యాల జిల్లా. ...ప్రతివాదులు

ప్రతివాదుల కి దావా సమను

వాదులు, ప్రతివాదులు అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఉన్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 15-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 15-09-2023

K.సాయి స్వరూప్,
E. మల్లికార్జున రెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్లు,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.7/2023

వి.దామోదరుడు.
...వాది

V/S

వంకదార సుబ్బారావు అలియాస్
వంకదార వెంకట సుబ్రహ్మణ్యం,
S/o. వి.చలపతి రాయుడు,
మెయిన్ బజార్, చాగలమరి పోస్ట్ & గ్రామం.
నంద్యాల జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు దావాలో వాది బాకీ రాగోరి ప్రతివాది పై దావా దాఖలు చెయ్యగా కోర్టు వారు ప్రతివాదికి సమన్లు ఎన్నిసార్లు పంపిననూ మీ నుండి ఎటువంటి జవాబు లేనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై 12-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో పై దావాను తీర్మానము జరుగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 12-09-2023

ఇట్లు
పి.యస్.మహబూబ్ బాష,
వాది తరపున అడ్వకేట్,
చాగలమర్రి పోస్ట్.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No.330/2021IN O.S. No.25/2021

1) గంగవరం మహేశ్వరమ్మ @ చెవ్వా పరమేశ్వరమ్మ, వయస్సు 66 సం॥లు,
W/o.గంగవరం రామ తులసీశ్వర్ రెడ్డి, హిందూ, హౌస్ వైఫ్
R/o. గువ్వంపాడు విలేజ్ @ మహానంది మండల్, నంద్యాల జిల్లా.
2) అయ్యలూరు మల్లమ్మ @ చెవ్వా మల్లమ్మ, వయసు 70 సం॥లు,
W/o.అయ్యలూరు నాగ బాసిరెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o. చాబోలు పోస్ట్ & విలేజ్,
నంద్యాల మండల్ & జిల్లా. ...వాదులు/ పిటిషనర్లు

Vs

D1: కాకనూర్ రామేశ్వరమ్మ @ చెవ్వా రామేశ్వరమ్మ, వయస్సు 74 సం॥లు,
W/o. లేట్ కాకనూర్ శివ రామిరెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o మసీదుపురం విలేజ్, మహానంది మండల్, నంద్యాల జిల్లా.
D6. చెవ్వా రేవతి, వయసు 24 సం॥లు,
D/o. లేట్ దూర్గ పార్వతీశ్వర్ రెడ్డి, హిందూ, హౌస్ వైఫ్,
R/o. దీబగుంట్ల పోస్ట్ & విలేజ్, గోస్పాడు మండల్, నంద్యాల జిల్లా.
...ప్రతివాదులు/రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ కు ఆర్డర్ -39 రూల్ -1 నోటీసు

పిటిషనర్లు, రెస్పాండెంట్ అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఇంజక్షన్ కోరినందున సదరు పిటిషన్ లో నీ యొక్క హాజరు నిమిత్తం 15-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా పిటిషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 15-09-2023

K. సాయి స్వరూప్,
E. మల్లికార్జున రెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్లు,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No.126/2023 In O.S. No.7/2023

వి.దామోదరుడు. ...పిటిషనర్/వాది

V/S

వంకదార సుబ్బారావు అలియాస్
వంకదార వెంకట సుబ్రహ్మణ్యం,
S/o. వి.చలపతి రాయుడు,
మెయిన్ బజార్, చాగలమరి పోస్ట్ & గ్రామం.
నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబరు దావాలో పిటిషనర్/వాది బాకీ రాగోరి రెస్పాండెంట్/ప్రతివాది పై దావా దాఖలు చేస్తు మరియు attachment before judgement పై నెంబరు గల అర్జీ దాఖలు చెయ్యగా కోర్టు వారు రెస్పాండెంట్ కి నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ మీ నుండి ఎటువంటి జవాబు లేనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై 12-09-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు పైన తెలిపిన అర్జీలో తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో పైన తెలిపిన అర్జీ తీర్మానము జరుగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 12-09-2023

ఇట్లు
పి.యస్.మహబూబ్ బాష
వాది తరపున అడ్వకేట్
చాగలమర్రి పోస్ట్.
నంద్యాల జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

O.S. NO.450/2021

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్
Rep by its బ్రాంచ్ మేనేజర్,
N.G.O'S కాలనీ బ్రాంచ్. ...వాది

వర్సెస్

1.అవుకు ఆది లక్ష్మమ్మ & others.
...ప్రతివాదులు

1 ప్రతివాది అడ్రస్:
అవుకు ఆది లక్ష్మమ్మ భర్త మద్దిలేటి, హిందూ బిజినెస్
ఇంటి నెంబర్.10-158, తెలుగు పేట, నంద్యాల టౌన్
నంద్యాల జిల్లా.

1.వ ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది ప్రతివాదులు పైన దావ దాఖలుచేసి ఉండి. 1.వ ప్రతివాది ముద్ర లోను తీసుకున్నందుకుగాను ఆలోను మొత్తం తీర్చ నందువలన లోను మొత్తం రాబట్టుకొనుటకు గాను సమన్లు నోటీసులు పంపినను. 1.వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు సామాన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు తేదీ.12-9-2023 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరఫు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పరోక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ.12-9-2023

ఇట్లు
G.V.N.ప్రసాద్
వాదిపరం అడ్వకేట్
నంద్యాల.
Ph: 9398934208.